# పసుల కాపరి

"శండిల"

౧

"సూరీ! కమతముంటావురా?"

"చిత్తం."

"జాగ్రత్తగా దిరగాలి."

"చిత్తం"

"ఏం పత్తెయ్యా! కొడుకుని పెట్టడానికి నీ కిష్టమేనా?"

చిత్తం. బాబయ్యా-ఖామందులు తిప్పుకుంటా మంటే కాదంటానాండి"

"ఆఁ-అలాగే-మనకైనా పనంతె హెచ్చుండదు లే. దుక్కిటెద్దజత రాముణ్ణీ, భీముణ్ణీ మేపడం. పాడి గొడ్లు గేదెనీ, ఆవునీ మళ్లించుకురావడం. పోతే కసవూడ్చి నీళ్ళు చల్లి పేడ చెయ్యడంలాంటి చిల్లరమల్లర పన్లు."

"చిత్తం"

"మరి జీతం మాట?"

"తమరే తెలవియ్యండి బాబూ-మీ పాదాలకాడ పడుండేవోళ్ళం-మీమాటంటే మాటే"

"నాలుగుగోన్లు-అంటే బుడమలు, జొన్నలు, తెల్లవడ్లు కూడా కొలుస్తాం. అర్లు లేనే లేవనుకో"

"కాటాలా-ఏమీమూలాండి?"

"మూతికట్లురా - ఈ రోజుల్లో కాటా లెవరి స్తున్నారు!"

"చిత్తం కట్టి, కమ్మా"

"కట్ట ఇస్తాను. పోతే కళ్ళంలో ఆగాడ దీసుకో వచ్చు, పరిగకూడా మీరే ఏరుకుంటారు"

"చిత్తం-చాలుండి మారాజా"

"ఇవాళ పండుగగదా-రేపటినుంచి మళ్లించు"

"చిత్తం."

"వింటున్నావా సూరీ-పాలికాపుదనం అంటే పకడ్బందిగా వుండాలి."

"చిత్తం" తండ్రీకొడుకులు వీధిలోకి ఖామందు కామరాజు నడవలోకి వెళ్ళడం స్పష్టంగా చూసి ముసిముసిగా నవ్వుకొంది ఆ తొలివసంతసంధ్య.

"ఒసే-చూశావా-"

"ఆఁ- వింటూన్నా ఆతండ్రీ కొడుకుల వరస-బాగా నేవుంది "చిత్తం — పొంగలీ" అంటూ విలక్షణంగా వ్యాఖ్యానించింది మాటకుముందు సామెత రానిదే నోరువిప్పని శ్రీమతి కాంతమ్మ.

"అంతే- నీ వెప్పుడూ అంతే- ఆలోచించావో లేదో రేపటినుంచి నీ బెడద వదులుతుంది. కుర్రాడు చింతపిక్కలాగ గిడసగా వున్నాడు. పైపనంతా పరుగున చేసుకుపోతాడు. వాకిలి వూడుస్తాడు; కళ్లాపు చల్లుతాడు; పేడచేస్తాడు; అంట్లూ చెంబులూ దోముతాడు; పాలు దియ్యగలడు; కావిడితో మంచినీళ్ళు దెస్తాడు; ఇంకా పైపను లంటావా నీవుచెప్పి ముప్పితంగా చేయించుకోవడంలో వుంది" ఇంకా యేకరువు పెడుతూనే వున్నాడు కామరాజు-

"మరి వేవీ లేకుండా పుట్టెడుగింజలూ పోసి పుటకొక్కలా వాణ్ణి మేపుదామనుకున్నారా- సరదాగా" వెటకారమాడింది ఇల్లాలు.

నాటిరాత్రి పడుకునేముందు ఏదో ముఖ్యమైనపని మరచిపోయినట్లు కామరాజు మంచంమీద నుంచి లేచి, ఆరిపోబోతున్న పెద్ద హరికేన్‌లాంతరు వత్తి ఎగద్రిప్పి, వీధిగదిలోకి తీసుకెళ్ళి, మొలత్రాడును మెలవేసిన వెండిగుత్తిలోని తాళపుచెవితో దసుకు కొట్టి తలుపుదీసి, డైరీ నోటుబుక్కులో ఇలాగ స్పష్టంగా వ్రాశాడు-

"హేమలంబ నామ సం॥ రం చైత్ర శు ౧ మి వాడు పైలకాడ వుండడానికి వెలమలకుర్రాడు డొక్క పత్తెయ్య కొడుకు సూరయ్యను యెనిమిదిబస్తాలు, మూడుధాన్యాలు కలిపి కొలవడానికి- కట్టకమ్మ- కళ్లం పరిగ వాడివే- కుదుర్చుకోవడ మైనది."

## ౨

"గుఱ్ఱంలాగ కుక్కను మేపి రైతు తానే మోరి గాడట"- అలాగుంది మీపని."

"అదేం అలాగంటున్నావు"- మందహాసంతో అడిగాడు కామరాజు నెత్తిమీది పచ్చగడ్డిమోపు క్రిందబడేసి రెండుపాయలుచేసి దాన్ని కొంత దూడ యావుకు, కొంత పాడి గేదకు పంచివేసి.

"అవునండీ—మీరేమంటారో వినున్నానా- ఎనిమిదిగొన్లు జీతగాడున్నాడు—మనకి గడ్డిమోపు మోత, కుడితిగలుపుకోవడం తప్పలేదు." "ఇవేళటికే నే—సూరిగాడికి కొంత పులపరంతగిలిందట—అలాగల్లి నువ్వు కళ్లంచూసుకొని దంపచెక్కల మీంచి వస్తూ ఓ మోపుకోసుకొచ్చాను."

"సరే—లేచి కావిడేసుకోండైతే"

కామరాజు లేవబోతూంటే.

"బాబయ్యా—జీతం" అంటూ సందులోంచి పైలకొడిసూరి తల్లి మాలి పిలుపు వినబడింది.

"అదిగో ఆ పేరింటేవి సిద్ధమయ్యింది. ఏదివిప్పినా మనకిది దప్పదు. కొలిచి ఆవిణ్ణి సాగనంపండి."

"అలా నడవలోకిరావే" అని ఆజ్ఞాపించాడు కామరాజు దాన్ని.

"ఇదిగో—శ్రావణమాసం. ఈ నెలకికూడా పాతబుడమలే కొలుస్తున్నా. ఊడుపులైన కాడనుంచి తెల్లవడ్లు ఇస్తాం. తట్టబట్టు" అన్నాడు. "నాలుగు నెల్లు దిన్నాంగాదుండి బుడమలు. ఈ నెలైనా తెల్ల గింజలు ఇప్పిస్తారనుకున్నాను." "జానో — నీ కొడుకుని సరిగ్గా తిప్పడంచేతగాదుగాని తెల్లవరి ధాన్యం కోసమని నిఘామటుకు చేస్తావు" సాధించింది కాంతమ్మ. మరి మాట్లాడలేదు మాలి. అసలే ఆమెంటే హడలు. తట్టలోకి ఆరుకుంచాలు కొలిచి గుమ్మందాకా వెడుతూ "మాలీ—కళ్ళం అడుగు నువ్వుగింజ లెన్నయ్యోయ్?" అన్నాడు.

"ఎన్నండీ—రాయి, రప్పా—మట్టి చెడ్డా నొల్లుకుంటే పదకుంచాలయ్యాయుండి" అబద్ధ మెరుగని సత్యకాలపు పేద ఇల్లాలు మాలి ఆ మాట అని కొంగుకొస చుట్టకుదురు చుట్టుకుని ఆయన్నే తట్ట ఎత్తమని బుడమలు మోసుకుపోయింది.

కాంతమ్మ ఏదో స్ఫురించినట్టు దీపం పట్టుకుని ముకుడిముంగుకొచ్చి "ఏదీ—కూలి కుంచమేనా?" అంది చేతిలోవిలావుక్కంటూ.

"పిచ్చిదానా అంతా అనుమానం. ఇదంతా కూడబెట్టి ఎక్కడికి పట్టుకెడదామనో—" పరాగమాడాడు కామరాజు.

"అయ్యో—ఇంతకాలానికి పాటిమీద బరులు చేరారు మహాదాతలు—వీధులుగట్టి విస్తళ్ళెయ్యండి" తిప్పుకుంటూ విసావటంగా లోపలికి పోయింది కాంతమ్మ. మర్నాడుపొద్దుట కొంచెం ఆలస్యంగా వచ్చిన సూరిగాణ్ణి అరగంటసేపు సాధించి మరీ పురమాయించింది.

## 3

"నా కేటితల్లికి బిడ్డవాతేనేం — పాలికాపాడికి కొడ్డువాణ్ణేనేం" అన్నారిందుకే" పట్నంవెళ్ళి పదింటికి తిరిగొచ్చిన పెనిమిటి కామరాజు కాళ్ళుగడుక్కుని తుడుచుకుంటూ గదిలో అడుగుబెట్టేడో లేదో ధ్వజమెత్తింది కాంతమ్మ.

"ఏం జరిగిందేవిటే—అలా విరుచుకు పడుతున్నావు."

"ఏంజరిగిందా—అలా పాకలోకి పదండి. ఆ రాముడి వెనుపట్టి ఎంతమందాన్న తట్టుదేరిందో—బండెద్దును మప్పుకుంటారే అనుకోండి—అలాగ తొక్కలు చీరుకుంటారా? లొంగలేదే అనుకోండి—కాకపోయినా అంతా పుట్టినవాడే గడిదేరారా" దంచేస్తోంది కాంతమ్మ.

కామరాజు చరాలున లేచాడు. రెండుఅంగలలో పసువులపాకలో వున్నాడు. రాముడు తుంటిమీద తట్టు దేరివుంటే చెయ్యివెయ్య బోయ్యాడు. అదిసర్రుమంది. ఇటు అటు మసిలి "క్రొత్తి అనుకున్నాను—కుర్రాడెంత పనిచేశాడు—సవారీగాని దీయించాడేమో—ముద్దంతా పేడయ్యింది" "అయ్యోరాతా—కొత్తేమిటండీ — యెండల్లో ప్రవేశించాడు — పదిహేను కార్తెలు గడిపాడు—పేడో రేపో వరిచేలు తెరుతాయి—ఇంకా కొత్తే—ఇలా కొట్టుకుంటే బండెద్దు పనికొస్తుందా?"

కామరాజుకి కూడా కోపం ఆగలేదు. ఆపట్టునే తోటగరువు కెళ్లాడు. చింతలక్రింద గడ్డిమేటి మకాం

లోవున్న పసులకాపరిపై ఉరిమి విరుచుకపడ్డాడు. "సూరీ—నువ్వేనా రాముణ్నిలా చితకగొడతా. ఇదిగో— ఇప్పుడు నిన్ను మెడవంచి చింతబరికెతో బాదితేనో" అంటూంటే పుంతలోంచి అటువెడుతున్న సత్తెయ్య అంటున్నాడు "కాపాడాలి—ఖామందులమాటకడ్డొచ్చాను—ఆడితప్పేమీ లేదుండి. పెద్దకాపుగారు సాక్షి. మలుపుతున్నాడుండి బండెద్దుని. ముక్కుదాడుకులొంగింది గాదు. ఆ టైములో కొంచెం తగిలించాలుండి. ఎద్దును సాకీ చెయ్యడం మాటలా బాబూ. నాలుగు కాళ్ళూయెత్తి సవారీచేయించాలి-అఁ అంటేఆగిపోయేటట్టు చెయ్యాలి."

పైపొలంలో జనుములుదూకి జల్లి మళ్ళల్లోంచి నీళ్ళు తెగొడుతున్న పెద్దకాపు వెంకన్న సత్తిగాడికి, సూరిగాడికి మదుపు చేశాడు. లేకపోతే సూరిగాడిపని యేమైఉండిపోయేదో-

"అక్కర్లేదు బాబయ్యా. ఇయాళనుంచి రాముడుగాని, భీముడుగాని బండిదోలులో గాని దుక్కిలో గాని పేచీపెడితే నన్నడగండి." తమాయించుకుని సద్దుకున్నాడు సూరిగాడు.

మగడు మగిడివచ్చేవైఖరిలోనే పసికట్టింది కాంతమ్మ వొత్తినే తిరిగొచ్చాడని. ఆమె మరేమీ అనలేదు. సూరీకూడా ఆ వేళటకి ఖామందులతో ఆట్టే నోరు కలుపుకోలేదు. ఏ ఏ వేళలో యజమానులతో యెలా మసులుకోవాలో ఈసరికి వాడికి మచ్చికయ్యింది. తన పనితనంలో నిగ్గువారికి కనబడే క్షణంకోసం ఎదురు తెన్నులు చూస్తున్నాడు.

కోతలు, నుప్పనూర్పిడులు అయిపోయాయి. చెరువుకింద పంపుల్లో జనపచేలు పూతెక్కి కాతలు పెడుతున్న రోజులు. కాంతమ్మ షష్ఠినాడు రాత్రి పేటతిరణాలకి ప్రయాణం గట్టించాడు కామరాజు. పెందరాళే పెరుగూ అన్నందినేసి సవారీ బండీలో బాగా జనుము, పరకలు పరుపులా పర్చించి సూరిగాణ్ణి త్వరపెట్టాడు. వాడు పని ముగించుకుని ఇంటికిబోయి కూడు దినొచ్చేసరికి తొమ్మిదయ్యింది. అప్పటికే అమ్మగారు అయ్యగారు విసుక్కుంటూ కారాలుమిరియాలు నూరుతున్నారు సూరిగాడిపై. "పర్వాలేదు బాబయ్యా పేటెంతసేపండీ" అంటాడు వాడు-

"లేదంటే అయిదు మైళ్ళుందా. రేవటిదారి పుంతగోతులు-పొడుగునా బళ్ళరద్దీ" ఇంకా యేమేమో సణుగుతాడు కామరాజు.

"ఉండనియ్యండీ- బండిగట్టిన గంటలో తీర్థం కాడ వాలమూ" ధీమాతో వస్తుంది వాడి సమాధానం. సవారీబండిలో ఇద్దరే-ఇస్తోకు-కామరాజు, కాంతమ్మ కూర్చున్నారు. "పోనియ్యాలి" హుషారిచ్చాడు సూరిగాడికి.

ఊరికి పడమరగా చెరువుగట్టు దాటి గొలుసు వెడల్పు దండుపుంతలో బడింది కామరాజుగారి బండి. దారికడ్డుగా అన్నీ బళ్ళే. మోటుబళ్ళు. కూడుబళ్ళు. నాటుబళ్ళు. సవారీబళ్ళు. ఒకదానికొకటి పోటీపడి లగెత్తుతున్నాయి. ఈ పెడా ఆపెడా దోవన జట్లుజట్లుగా కబుర్లు చెప్పుకుంటూ కర్రవేసుకు తండాలుగా సాగిపోతున్నారు జనం. సూరిగాడు అదనుకై పొంచి అదిలిస్తున్నాడు రాముణ్ని, భీముణ్ని. అవీ బాగా లొంగి వాడిచేత పార్వీసయ్యాయి.

ఇంతలో ఏ మూలనుంచి వచ్చిందో పెద్దకాపుగారి మువ్వలు తాపిన కొమ్ములున్న నరెడ్ల సవారీబండి లగెత్తిన గిత్తలతో దాటేసింది వాళ్ళబండిని. సూరిగాడికి రిమ్మెత్తింది. 'అమ్మగారూ! కొంచెం జాగరండి' అని రాముడు తోక మెలేసి, 'జా' అని భీముడిపై ఒకటి చరిచాడు. మరి వాటికేమి జ్ఞాపకమో. అందులో రాముడికి గుర్తొచ్చివుండాలి సూరిగాని తర్ఫీదు. వాళ్ళంతా అరచేతి మందాన తట్లుదేరిన వాడు దగిలిన కొరడా చివరి చురుకులు ఛెళ్లున దాని వెన్నున మెదిలాయి. అంతే-- మతిబోయింది వాటికి.

సరిగా కోనేటివద్ద పుంతమలుపు కొచ్చేసరికి— అంటే పేటకింక సగందూరం—కామరాజుగారిబండికి అన్నీ లొక్కైపోయాయి.

"మాశావా ముడ్డికి పేడయ్యిందల్లా బండెద్దేనా అన్నారిందుకే. లేదంటే నూరు బళ్ళని తప్పుకొచ్చాం" అని భర్త అంటుంటే—

"ఎంత లేదన్నా మదుపు చెయ్యడంలో కూడా వుంటుంది" అని నసిగిన కాంతమ్మ గొంతు విని హృదయాన్ని హాయిగా స్థాయిపర్చుకున్నాడు సూరీడు.

"జాగ్రత్తరోయ్. ముందు తీగలగొయ్యి" అని హెచ్చరించాడు కామరాజు. వెనక నాలుగుకాళ్ళ సవారీతో మీదబడుతున్న పెద్దకాపుగారి నరెడ్లబండి ఉరకడంపై ధ్యాస నిల్పిన సూరిగాడికిది వినపడింది. కాదు. రోషంతో నర్రల్ని బాదేస్తున్నాడు పెద్దకాపుగారి పాలేరు. సూరిగాడు భీముణ్ని సైకజేశాడు. మరి

వాడికేం పాఠం ఎలాగ వూదాడో—ఆదాపటిది సందివ్వలేదు వరెద్దుకు. ఇక అటు లాభం లేదని రాముడి వైపు పట్టించాడు ఆ బండివాడు తప్పిద్దామని. దాని పౌరుషం అసలే నల్లత్రాచు లాంటిది—యెడమియ్యలేదు.

బండిమీద బండిచొప్పున దంపయాత్రి బయలుదేరింది కామరాజు గారి బండిమీదికి. రాముడు, భీముడు నాలుగాళ్ల సవారీమీద వున్నాయి. ఉంకుండి బండి దొంగుతుంటే లోపలి దంపతులు ఉత్సాహం ఆపలేక ఒళ్లుమరచి నవ్వుకుంటున్నారు.

ప్రమాదం అనేది సంభవించే క్షణంవరకు కేవలం ఒకమాట. మరు నిమేషంలో కామరాజుగారి బండి గోతిలోవుంది. లేదు ఆ గొయ్యే దారికి మధ్యలో వుంది. ధడక్ మని కామరాజుగారు తొట్టిమీదినుంచి ఉండ్రం ముక్కలాగు క్రిందబడ్డారు. ఎడ్లకాళ్ల త్రొక్కిడి. రాముడు రెండుకాళ్ళు ముందుంచాడు లగెత్తుతూ. సూరిగాడు త్రుటిలో ఆపదసుత్రించాడు. బండిలోంచి "సూరీ" అన్న కాంతమ్మ గావుకేకన్నాడు. అంతే. ఆఁ ఆని తల్రత్రాళ్లు బిగలాగేడు. పైప్రాణాలు పై కెగసిపోగా పడివున్నాడు కామరాజు రాముడి నాలుగు కాళ్లమధ్య. అంత గమనం ఏమయిపోయిందో-బండెద్దు జ్ఞానమున్న మనిషికన్న భద్రంగా ఏమీ కదలకుండా నిలబడిపోయింది. "ఫర్వాలే దమ్మగారూ—కామందులు నెమ్మదిగా లెగండి" అన్నాడు పోలుగ్ర మొగను నిలబడ్డ పశుల కాపరి వొళ్లు దులుపుకుని లేచి మళ్లీ యథాప్రకారం బండిలో కెక్కి కూర్చుని "నీ యిల్లు వెయ్యిళ్లు మొదలై-బ్రతికించావురా సూరీ" అన్నాడు కామరాజు. అపుచేయడం, అందులోనూ ఆ బాటన బండిని అడ్డంగా వుంచడంలోను నేర్పు ఆ పైలవానికే యెరుక. తన యజమాని కిసుమంతైనా ఆపదగలుగలేదు. ఒక బండీ కూడా తమను దాటలేకపోయింది. బారుగట్టి బళ్లన్నీ నిలబడిపోయాయి-తీర్థానికి అందరికంటె ముందు చేరుకున్నారు ఆలస్యంగా బయలుదేరిన రామరాజు దంపతులు సురక్షితంగా. ఇంటికికూడా అలాగే వచ్చారు. మర్నాడు నాలుగు గుంచాల కొత్తవడ్లు బరాతు యిచ్చారు సూరిగాడికి. "మా బాగా తయారుచేశావురా గిత్తల్ని. మరి రెండోబండికి చోటివ్వవు గదా" అని విస్తుపోతుంటాడు పెద్దకాపు. తీర్థానికెళ్లి వచ్చిన మరువాడినుండి కాంతమ్మకు, కామరాజుకు సూరీడుపై తొల్లిటి అభిప్రాయాలు మారిపోయాయి-ఏమి వండుకున్నా వాడి కింత పెట్టకుండా తినేవారు గారు. వాడూ దాన్ని మహా ప్రసాదంగా అందుకునేవాడు.

౫

"ఒరే సూరీ! "శివరాత్రికి జీడిపింది"లంటారు. మరి మనగరువులో మావుళ్లేమీ కాయలేదురా?" చిక్కుడాకుల్లో పరమాన్నం ప్రసాదం పాలేగుకు వెడుతూ అడిగింది కాంతమ్మ.

"అమ్మగారూ! మావుళ్లు మాబాగా పూశాయి గానండి తేనెమంచుబట్టి చాలాకాడికి రాలిపోయిందండి. ఇవాళీ సాయంత్రం వచ్చేటప్పుడేఁవన్నా వుంటే మంగాం గట్టుకొస్తాలెండి" అన్నాడు సూరీడు.

"పత్రా—'అమ్మగారిళ్లు ధర్మలోగిళ్ళ'ని పుంతంట బోయేవాళ్లంతా పుణుక్కుపోతూనే వుంటారులే- మనకి పచ్చడిబద్ద లేసుకుందామంటే బంగారంకన్నా అపురూపమైపోతాయి" సాగదీసింది కాంతమ్మ.

సూరిగాడు రాముణ్ణీ, భీముణ్ణి విప్పుకుని తోట గరువు వైపు సాగిపోయాడు. కామరాజు వీధి అరుగు మీద వెంకన్న కాపుతోను, మరొకరిద్దరితోను శివరాత్రికి భీమవరం. ద్రాక్షారం, కోటిపల్లి తీర్థాల ముచ్చట్లు పిచ్చాపాటీ చెబుతున్నాడు. కాంతమ్మ యింట్లో పనిచూసుకుంటోంది.

పదకొండు గంటలయ్యింది. వీధి అరుగు చివర కూర్చున్న వెంకన్న ఉన్నట్టుండి దక్షిణంవైపు చూసి "అదేటి - కామరాజుగారూ చూడండి మీ రాముడదేంటి లగెత్తుకొచ్చేస్తున్నట్లుంది" అంటూనే వున్నాడు రాముడు ఒక్కబిగిని ఉరకబెట్టుకుంటూ ఊడిపడింది. దాని తల్రత్రాడు తెగివుంది. అరుగు మీద అందరూ దాని అగావుకి ఆశ్చర్యపడ్డారు. కామరాజునుచూసి అట్టేనిలిచిన రాముణ్ణి పరకాయించి వెంకన్నన్నాడూ "ఏఁవండో - ఏదో విశేషముంది. లెగండి. ఏకారణం లేనిదే ఎద్దిలాగ త్రెంపుకుగాదు"- కామరాజు వెంకన్న చేతికర్ర లుచ్చుకు బయలుదేరాగో లేదో తోటవైపు రాముడు మళ్ళీ రెండే రెండు అంగలు వేసి పరుగుతీసింది "వేగిరండి" అంటూ వెంకన్న కామరాజును త్వరపెట్టాడు.

రాముడు దారితీస్తుంటే వెనకవాళ్లిద్దరు నడుస్తున్నారు. తిన్నగా రేవటి పంపుకువెళ్లింది గిత్త. ముమ్మాల మొగలోవున్న విరగబూసిన మోదుగ చెట్టువార రెల్లుదుబ్బల మధ్యనున్న పెద్దపుట్టదగర ఆగిపోయింది. పుటకల్లంత దూరాన పడివున్నాడు సూరీడు. వాడి చేతికి బాగదు యెడంలో కర్ర, కర్ర కొసన సన్నని నెత్తురు జీరయెర్రగా అనింది. "అన్నా—కుర్రోణ్ణి పురుగు ముట్టుకుందండి—నురగలు గ్రక్కుతున్నాడు" అని వెంకన్న "మీరిక్కడుండండి కామరాజుగారూ" అని చెప్పి రాముణ్ణి వెంటబెట్టుకుని మరి అయిదు నిమిషాలకు సవారీ బండితో సిద్ధమయ్యాడు. ఈ లోపున పరిసరాన్ని పరకాయించి పుట్టమీద విడువబడ్డ కుబుసం పరీక్షించి కుట్టింది త్రాచే అని స్థిరీకరించుకున్నాడు కామరాజు—సూరీడుకు స్పృహ లేదు—గిలగిల తన్నుకోడంకూడా లేదు. ఊరికే నోటంట నురగలుమాత్రం వస్తున్నాయి.

వెంకన్న కాపు ధైర్యమైన వాడు. వొత్తుగా పరకలు పరిచిన బండిలో గడ్డి జాగ్రత్తగా సర్ది రెండు చేతులతోను సూరిగాణ్ణి లేవనెత్తి పడుకోబెట్టారు. 'సరిగా కూర్చోండి' కామరాజును హెచ్చరించి గిత్తలిని అదిలించాడు. మరి వాటి ఆగుర్దా ఆలాంటిదో లేక వాటికివ్వబడ్డ తర్ఫీదు అటువంటిదో—ఆఘాలమేఘాల మీద సవారీబండిని ఇంద్రరథంలాగ యెత్తుకుని అరగంటైనా గాకుండా రావులపల్లి చేర్చాయి—వెంకన్న విస్తుపోయాడు వాటి ఉడాయింపు చూసి.

సూర్యుడు సరిగా నడునెత్తిన ఉన్నాడు. రావులపల్లె పాము మంత్రగాడిని గురించి వాకబుచేస్తే పాలెం వెళ్లాడు చీకటితోటే అని తేలింది. "నే వేస్తా బాబూ" అని వాడిపెళ్ళాం చెప్పింది. పాము మంత్రానికి ఆ నడుమ వాళ్లకి పెట్టింది పేరు. శ్రద్ధగా మంత్రం పఠించింది. ఒంటిగంటవ్వరకి కదిలాడు సూరిగాడు. చుట్టు చూస్తున్న జనంతో బాటు వెంకన్న కాపుకి, కామరాజుకి కళ్లు మెదిలాయి ఆనందంతో.

"ఇంక దీసుకెళ్లండి బాబూ—ఫర్వాలేదు. ఈ రాతిరికిమటుకు కునుకు రాకుండా చూడండి. త్రాచు బామే" అంది మంత్రగాడిపెళ్లాం. సూరిగాణ్ణి బండిపై పడుకోబెట్టుకుని యింటికి చేరుకునేసరికి రెండుగంటలయ్యింది. మరి వాటికి గుర్తేమిటో రాముడు, భీముడు మళ్లీ యింటికి వస్తుంటే "వెంకన్నన్నాడు" చూశారా గిత్తలెంత సంబరం పడుతున్నాయో—వాటికెంత జ్ఞానమో"—.

మరునాడు సూరిగాడు చెప్పాడు జరిగినదంతా "రేవటి పంపులో మొన్ననగా కోసిన జనుం పనమీగుంది గాదుండీ—కట్టగడుతున్నాను—మోదుగుల వార చెలకలో పరకలు గీరుతున్నాయి బండెడ్లు.

మరి రాముడుగాన ఆదమరిచి దాన్ని మట్టిందో యేమో—పొరవిడుస్తు విడుస్తు వుంది నల్లత్రాచు. బుసగొట్టి పడగెత్తి వెంటబడింది. రాముడు నావైపు లగెత్తుకొచ్చింది. నేను చూశాను—కర్ర కందలేదు పాము ఒక్కటే విసురు విసిరాను—అదే నే చేసిన పొరబాటు-కర్రేగనక చేతవుంటే తలపచ్చడిచేసేసేవాణ్ణి. గిరవాటేసిన కర్ర గురి తప్పలేదు సుమండి. సరిగా బరిమీదున్న త్రాచు పడగమీద తగిలింది. తల చిట్లే వుంటుంది. కాని నే అనుకున్నంత పని జరగలేదు. చూసుకోండి దాని రోసం. చెయ్యెత్తున లేచింది. రెండు క్షణాలలో నామీదికొచ్చేసింది. ఇంక లాభం లేదనుకున్నా. అప్పుడే అయిపోయింది నాపాటు—అయినా మొండి ధైర్యంతో ఇటు తిరిగినట్టే తిరిగి తోకబట్టుకుని పైకెత్తాను పామును. కాని నా రోజులు బాగులేవు—జర్రున జారిపోయింది నిలువెత్తు పాము పొరతో. అంతే—మరుక్షణంలో కాటేసింది పాదం మీద. తర్వాత మరి నే నీ లోకంలో లేను. "బాబా! ఇంకా ఈ లోకంలో నూకలుండబట్టి బ్రతికాను." పాముల మంత్రగాడికి పారితోషికంగా చీర, జాంవారు బెట్టాడు కామరాజు పదికుంచాల వడ్లు గొలిచి.

ఇది జరిగిన వారం రోజులకు పట్టుబట్టి పాలెం నుంచి పాములాణ్ణి తీసుకొచ్చి పట్టించాడు నల్లత్రాచును మోదుగులపుట్టలో వుండేదాన్ని. కొందరు చంపెయ్యాలి దాన్ని విడవ్వరుగన్నారు. పుట్టలో ఎంతో త్రవ్వితేగాని బయట పడనే లేదు అది. ముందు రెండు మండ్రగబ్బలొచ్చాయి. తర్వాత జెర్రిగొడ్డు బయటపడింది. పాములాడు దానిచర్మం వొలిచి అమ్మకానికని పట్టుకుపోయాడు—బాగాలోతుకు త్రవ్వగా బుసలు కొడుతూ బరిమీదికి పడగెత్తుకు వచ్చేసింది నల్లత్రాచు. ఇంకా సూరిగాడి చేతికర్ర గాయంవల్లన పడ్డ పుండు మానన్నే లేదు—నాగస్వరం పాడి బుట్టలోకి

మళ్ళించుకున్నాడు పాములాడు—"గరళం పిండేసి ఆడించుకుంటా బాబయ్యా—బాగా మదిరపాం" అన్నాడు వాడు—అడ్డెడు బియ్యము, పాతపంచె, కుడితినీ వాడికిచ్చి సాగనంపి "ఎలాగైతే పగదీర్చుకున్నావురా పాముకు కోర లూడదీయించి" అన్నారు కామరాజు, వెంకన్న కాపూ నూరీడుతో.

## ౬

"ఆయుద్దాయ మిచ్చినవాడు ఆదమరవాలం"టా రందుకే చూడండి! నూరిగాణ్ణి. లేదంటే ఒక్కొక్క కొమ్మను కాటాబస్తా వుంటేదూ—ఈ పాటికి ఎల్లెక్కు పండిస్తూ వుండవలసింది యమునింట పాతకాపై" అని అరుగుమీద పరధ్యానంలో వున్న తన పెనిమిటి కామరాజుకు నాలుగు బాటలవుంత తూర్పువైపుకు కావడితో మోసుకెడుతున్న పసులకాపరి నూరిగాణ్ణి చూపించింది కాంతమ్మ.

"ఉండూ" అనిలేచి "ఒరే—నూరీ ఇలారా." అని పిలిచాడు కామరాజు.

"బుజాన బరువుంది బాబూ" అన్నాడు వాడు ఆగకుండానే.

"అక్కడ తూముకాడ దింపుకురారా పనుంది" ఇంకరాక తప్పిందిగాదు కుర్రాడికి.

నూరీడు ముసిగా నవ్వుకుంటూ వచ్చి కామరాజు ముంగిలిముందు తలవంచుకునే నిలబడ్డాడు. చెవుల తమ్మెట్లు, క్రొత్తి కబ్బా, పట్టజౌను మొలతాడు, మిసమిసలాడే పిక్కలు బూరెల్లాగున్న బుగ్గలు అదే యావగా చూస్తోంది కాంతమ్మ. ఎప్పుడు తమ యింట్లో చాకిరిచేసే కుర్రాడే అయినా వాడిలో ఆమెకు ఆ నూతనవత్సర వసంత ప్రాదుర్భావ సుప్రభాతంలో క్రొంగ్రొత్తకాంతులు మెరుస్తున్నట్లు తోచింది.

"వల్లేనా ఒరే అవి?"

"చిత్తం."

"ఎక్కడికి?"

"రావులుపల్లి బాబూ!"

"పాము మంత్రగాడికేనా?"

"చిత్తం."

"లేదంటే రెండు కాటాలుంటాయా?"

"చిత్తం."

"ఒరే—అయిదు మైళ్ళు ఆ పట్టా న్నే మోసుకు పోగలవట్రా."

"ఆడు పెట్టిన జీవంగాదు బాబూ. అంతదూరమేంటిబాబూ—ఇంకో అంతైనా మంచినీళ్ళు గాకుండా తిరిగేస్తాను."

"రెండు కాటాలు మీ వేరా?"

"అబ్బే! ఒకటి బాబు ఇచ్చిరమ్మన్నాడండి. మరొకటి మనూరులో దండిన బాపతు. ఏటా కాటా రివాజు గాదుటండీ?"

"ఇదిగో. ఇలాగరండి" అని లోపలికి పిలిచి ఏమో నసిగింది పెనిమిటితో కాంతమ్మ

"నూరీ—కావిడిబట్టుకొచ్చి నడవలో బెట్టు—ఇవ్వాళ పండుగగాదురా. ఇక్కడే భోంచేసి చల్లబడ్డాక సవారీబండి గట్టు కొండ్రకోట తీర్థానికి. అమ్మగారొస్తారు. దారిలో ధాన్యం రావులపల్లిలో దింపేసి వద్దువుగాని. వస్తే నేనూవస్తా" ఆజ్ఞాపించాడు కామరాజు.

నూరిగాడు కావడి ఖామందుల ఇంటిలో బెట్టేశాడు. భోంచేసేటప్పుడు మళ్ళీ యేటి ప్రసక్తి వచ్చింది. "మా బాబు అరగరిసెకు తక్కువైతే యీ యేటికి కమతం బెట్టునన్నాడుండి" నూరిగాడు నవ్వుతూ అన్నాడు.

"జీతంమాట కేంలే-మీ బాబుతో మాట్లాడతాను గాని నువ్వుమటుకు మా కమతం వొదలగూడదు" అన్నారు కాంతమ్మ, కామరాజూ.

సాయంత్రం మూడింటికి సవారీబండి కట్టారు. నూరిగాడు తోలడం అంటే ఎంత సరదా! గంట గాకుండా రావులపల్లిలో ధాన్యం చేరవేసి కొండ్ర కోట నూకాలమ్మ గుడిముందు ఆపుచేశాడు బండి. కామరాజూ, కాంతమ్మా అమ్మవారికి పళ్ళిచ్చుకున్నారు. సత్తిగాడికి తెలియకుండా నూకప్పకు అనాడే మొక్కాను అనిచెప్పి చాటుగా ఇచ్చిపంపిన కోడిపిల్లను అమ్మవారి కప్పగించాడు నూరయ్య. తీర్థం నుంచి తిరిగొస్తూ దంపతులు ఎంతగానో తమలో శ్లాఘించుకున్నారు నూరిగాడి ప్రజ్ఞ, చురుకు, వినమ్రత, విశ్వాసం, కృతజ్ఞత మళ్ళీ మళ్ళీతలుచుకుని!